


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



మంగళవారం 7 జనవరి 2025 4 పేజీలు


### ప్రజావాణిలో వచ్చిన
# దరఖాస్తులను పరిష్కరించండి

- ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయండి
- వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**



ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, పలు సమస్యలపై జిల్లాలోని ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వాటిపై చర్యలు చేపట్టాలని తెలిపారు. భూ సవ ుస్యలు, రైతు భరోసా, పెన్షన్లు, ఇతర సమ స్యలపై అర్జీలను సమర్పించారు. ఈ రోజు (96) దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవ ంతం చేయాలని, ఇప్పటికే సర్వే చేసిన వివరాల్లో రూఫ్ వివరాలు, గోడల వివరాలు పరిశీలిం చాలని అన్నారు. ఇంతకుముందు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు, దివ్యంగుల లబ్ధిదా రులకు పంపిణీ చేసిన రెండు పడక గదుల ఇళ్ల వివ రాలు రేపటి లోగా సమర్పించాలని ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. కామా రెడ్డి మున్సిపల్ పరిధిలో ఇండ్ల సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్త కుండా గ్రామాల్లో ముంద స్తు ప్రణాళి కలు సిద్ధం చేయాలని అన్నారు. గత వేసవి (మిగతా 2లో)




### సంచార చేపల విక్రయ వాహనంను
## ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ఇందిరా మహిళా శక్తి (ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం) పథకం క్రింద మంజూరు అయిన యూనిట్ స్థాపించి ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం (మిగతా 2లో)

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### - ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి




**సూర్య - నవీపేట్**

మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా వివిధ గ్రామాలకు చెందిన 51 కళ్యాణ లక్ష్మి, 21 షాదీ ముబారక్ మొత్తం 72 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చట ంచి రాబోయే పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతం బాగుండాలని ఉపాధ్యాయులని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోరి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేయడం జరిగిందని గుర్తుచ ేశారు. గత ప్రభుత్వం లాగా మోసపూరిత హామీలు కుమ్మరించి ఓట్లను దండుకొని మోసం చేయడం మా వల్ల కాదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని సంవత్సర పాలనలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో పాటు మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేది కాదని ఇప్పుడున్న మా ప్రభుత్వ హాయంలో 40 శాతం చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తు న్నామని, బోధన్ నియోజకవర్గంలో నాలుగు (మిగతా 2లో)



## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీ లన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో (మిగతా 2లో)

### 1.52 కోట్ల విలువైన
## ఎండు గంజాయి కాల్చివేత

**సూర్య,భీమ్‌గల్**

నిజామాబాదు అబ్కారి శాఖ పరిధిలోని వివిధ మండలాల్లో పట్టుకున్న 1.52 కోట్ల విలువైన ఎండు గంజాయి తో పాటు (మిగతా 2లో)



## ప్రజావాణికి 122 ఫిర్యాదులు



**సూర్య ఇందూరు**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిం చాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 122 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్య లను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను (మిగతా 2లో)

# సంచార చేపల విక్రయ వాహనంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)
కలెక్టరేట్‌లో సంచార చేపల అమ్మకం వాహనం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద 10 లక్షల రూపాయలతో సంచార చేపల అమ్మకం వాహనం గాంధారి మండలం స్వయం సహాయక సంఘ సభ్యురాలు తేజావత్ లత కు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 4 లక్షలు సభ్యురాలు వాటా కాగా, 6 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సంచార చేపల అమ్మకం వ్యాపారం నిమిత్తం నితం శిక్షణ లో 5 రోజుల పాటు సభ్యురాలికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ వ్యాపారంలో మంచి రుచి గల కొత్త వంటకాలు తయారు చేసి వ్యాపారం చేయాలని తెలిపారు. చేపల సరఫరాకోసం మత్స్య శాఖాధికారులు సహకారం పొందాలని, చేపల సరఫరా చేసే వారితో టై అప్ చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు తేజావత్ లత మాట్లాడుతూ, ఇంటిలో తయారు చేసే వంటకాల మాదిరిగా రసాయనాలు లేని వంటకాలు తయారు చేసి అమ్మకాలు చేపడతామని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో అమ్మకాలు జరుపేవిధంగా సంచార వాహనాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. వ్యాపారంలో రాణించి మరికొందరికి ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మత్స్య శాఖాధికారి శ్రీపతి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి వృద్ధి అధికారి మురళీ కృష్ణ, గాంధారి మండల సమైఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి, మహిళా సభ్యురాల్లు, ఏపిఎం, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ప్రజావాణి

సూర్య రాజంపేట



రాజంపేట మండలంలోని సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే రెండు రోజులలో పూర్తి చేయమన్నారు. రాబోయే సీజన్ ఎండాకాలం దృష్ట త్రాగునీటికి సమస్య రాకుండా చూడమన్నారు దానితోపాటు ఇండ్ల టాక్స్ వేగవంతం చేయమని తెలిపినారు గతంలో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల తో పాటు ధరణి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు ఈ రోజున ఓటర్ల జాబితా ఫైనల్ ముసాయిదా వచ్చినది ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి 16 పోలింగ్ కేంద్రాలలో పురుష ఓటర్లు 6,187 మహిళా ఓటర్లు 6579 మొత్తం ఓటర్లు 12, 766 కామారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి తొమ్మిది పోలింగ్ కేంద్రాలలో పురుష ఓటర్లు 4520 మహిళా ఓటర్లు 5008 మొత్తం ఓటర్లు 9,528 కలరు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అనిల్ కుమార్. ఎంపీడీవో రఘురాం. ఎంపిఓ శృతి. ఎంఈఓ పూర్ణచంద్రరావు డిఆర్డిఏ. ఏపీఎం. సాయిల్. మిషన్ భగీరథ ఏఈ రజిత ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ మొయినుద్దీన్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ సూపర్వైజర్ హైమావతి కార్యక్రమంలో పాల్గొన్నారు..

## చిన్నారులను అప్పగించిన పోలీసులు

సూర్య మాక్లూర్



మండలంలోని దాస్ నగర్ సబ్ స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం గుర్తు తెలియని ఇద్దరు చిన్నారులను చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు వెళ్లి తీసుకొని వచ్చి చిన్నారులను వివరాలు అడగగా చెప్పకపోవడంతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టగా పిల్లల యొక్క కుటుంబ సభ్యులు సమాచారం తెలుసుకొని ఠాణాకు రావడంతో పిల్లల ఇష్ట ప్రకారం వారి అమ్మమ్మ గ్రామమైన మామిడిపల్లి గ్రామానికి పోలీసులు పంపించారు. వారి తల్లి సారక్క జిల్లా జైల్లో ఉండగా,తండ్రి మరణించడం జరిందన్నారు.

## దొంగల బీభత్సవం.. ఆలయాలలో చోరీ

సూర్య- బిక్కనూరు



మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారు లోని 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న రేణుక ఎల్లమ్మ, పెద్దమ్మ ఆలయాల్లో సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలి యని దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానిక పెద్దమ్మ ఆలయంలో గడ్డపారలతో తాళాలను పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి ముక్కుపుడక, పుస్తె మెట్టలతో పాటు 40 వేల విలువ చేసే ఆభరణాలను అపహరించుకుపోయారు. అలాగే పక్కనే ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయంలో హుండీ పగలగొట్టేందుకు విఫల యత్నం చేశారు. ఈ మేరకు ఆయా ఆలయ కమిటీల సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై రామచందర్ నాయక్ ఘటన స్థలానికి చేరుకొని ఆలయాలను పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామచంద్రనాయక్ తెలిపారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

సూర్య- బిక్కనూర్



మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో మంగళవారం మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాజరవుతారని, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ చెప్పారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు హాజరవుతారని, లబ్దిదారులు సకాలంలో హాజరుకావాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## మోడల్ పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

సూర్య రెంజల్

మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరు నుండి పదవ తరగతి లో ప్రవేశాలకు దరఖాస్తులను చేసుకోవాలని ప్రిన్సిపల్ ఫిరోజ్ హైదర్ అన్నారు. సోమవారం ఆయన ప్రకటన తెలుపుతూ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి 2025-26 సంవత్సరం గాను తరగతులకు ఈనెల 6 నుండి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని ఆసక్తిగలవారు https/telanganams.cgg.gov.in లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## పెద్ద కోడప్ గల్ లో జరిగిన రక్తదానం శిబిరం

సూర్య, పెద్ద కోడప్ గల్



రక్తదానం చేయడంవల్ల ఒక మనిషి బ్రతికించవచ్చని శ్రీ జగద్గురువు నరేంద్ర మహారాజ్ సంస్థాన్ కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ సునీల్ పటేల్ పేర్కొన్నారు. సోమవారం రోజున మండల కేంద్రం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ జగద్గురు నరేంద్ర మహారాజ్ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పెద్ద కోడప్ గల్ లో జరిగిన రక్తదానం శిబిరంలో 47 మంది రక్తదానం చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడుస్తూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు సౌదాగర్ గంగారం, మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు రమేష్, తానాజీ, ప్రేమ్ సింగ్, మండల బజరంగ్గళ్ అధ్యక్షులు కుమ్మరి పండరి, నవీన్ గౌడ్, దేవి సింగ్, సాయికుమార్, బర్దవాల్ నరేష్, నరేంద్ర మహారాజ్ శిష్యులు పాల్గొన్నారు

## సొసైటీ ఏర్పాటుపై వినతి పత్రం

సూర్య మాక్లూర్



మండలంలోని కల్లెడ గ్రామంలో సొసైటీని ఏర్పాటు చేయాలని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సహకార సంఘం ప్రధాన కార్యాలయంలో జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు .గతంలో కల్లెడ సొసైటీని మాక్లూర్ సొసైటీలో విలీనం చేయడం జరిగిం దని, జిల్లాలోనే అతిపెద్ద సొసైటీ కావడంతో ప్రస్తుతం సొసైటీ పరిధిలో సభ్యుల సంఖ్యతో పాటు లావాదేవీలు పెరగడంతో మా గ్రామంలో సొసైటీ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమ ంలో రమేష్,దినేష్, భూమయ్య,ఎం చౌహాన్, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)
కాలం లోని సమస్యలు దృష్టిలో ఉంచుకొని వచ్చే వేసవి లో త్రాగు నీటి సమస్యలు రాకుండా అద్దె బోర్లు పరిశీలి ంచాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించా లని, మురికి కాల్వల్లోని చెత్తను తొలగి ంచాలని, మురికి కాలువల్లోని నీరు రోడ్ల పైకి రాకుండా చూడాలని తెలిపారు. వేసవిలో మొక్కలకు వాటరింగ్ నిర్వహించా ల న్నారు. ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయాలని తెలిపారు. నర్సరీల్లో మొక్కలను వందశాతం సంరక్షించాలని తెలిపారు. డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వారి క్షేత్ర పర్యటనలో అన్ని అంశాలపై సమీక్షించాలని, పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..

(మొదటి పేజీ తరువాయి)
మండలాల్లో గల ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులకు రెండు కోట్ల నిధులు ఇచ్చామన్నారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో సంవత్సరానికి 12000 వేల రైతు భరోసా తో పాటు భూమిలేని నిరుపేదలకు 12,000, కొత్త రేషన్ కార్డులు, రేషన్ షాపులలో సన్న బియ్యం సరపర చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, ఆర్డీఓ రాజేందర్ కుమార్, తాహసిల్దార్ వెంకటరమణ ఎంపీడీవో ఎంపీడీవో నాగనాథ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 122 ఫిర్యాదులు

(మొదటి పేజీ తరువాయి)
పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 1.52 కోట్ల విలువైన ఎండు గంజాయి కాల్చివేత

(మొదటి పేజీ తరువాయి)
3.6 లక్షల విలువైన ఆల్ప్రాజోలం కాల్చి వేసినట్టు అబ్కారి శాఖ సీఐ వేణు మాధవ్ రావ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని వివిధ మండలాల్లో పట్టుబడిన ఎండు గంజాయి, ఆల్ప్రాజోలం లను డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యుడు కే. మల్లారెడ్డి ఆధ్వర్యంలో జక్రాన్ పల్లి మండలం మెడికేర్ సర్వీస్ ఫ్యాక్టరీ లో అబ్కారి శాఖ అధికారుల సమక్షంలో కాల్చి వేయడం జరిగిందని తెలిపారు. బోధన్ స్టేషన్ పరిధిలో 520 కిలోలు , భీంగల్ స్టేషన్ పరిధిలో 3.67 కిలోలు, మోర్తాడ్ స్టేషన్ పరిధిలో 2.1 కిలోలు, ఆర్మూర్ స్టేషన్ పరిధిలో రెండు కిలోలు, నిజామాబాదు స్టేషన్ పరిధిలో 3.6 కిలోల ఆల్ప్రా జోలం వివిధ కేసుల్లో లభ్యం అయినట్టు సీఐ పేర్కొన్నారు. లభ్యం అయిన వీటిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాల్చి వేయడం జరిగిందని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం లో డ్రగ్ డిస్పోజల్ టీం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)
బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

## ద్వి చక్ర వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

సూర్య మాక్లూర్

మండలంలోని దాస్ నగర్ సమీపంలో ద్వి చక్ర వాహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందడం జరిగింది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం సంపంగి సాయిలు,మక్కల ప్రవీణ్ లు ఇద్దరు కలిసి కూలీ పని నిమిత్తం నందిపేట్ వెళ్లి తిరిగి వస్తుండగా ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో సంపగి సాయిలు ద్వి చక్ర వాహనాన్ని మరొక ద్వి చక్ర వాహన దారుడు బేగరి విజయ్ కుమార్ ఢీ కొట్టడంతో గాయాలైన సంపంగి సాయిలు ను 108 అంబులెన్స్ లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ సోమవారం మరణించడం జరిగింది.మృతిని భార్య సంపంగి లత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# కేరళ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

- విద్యార్థి పై దాడి చేసి వాతలు వచ్చే విధంగా కొట్టిన యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ డిమాండ్
- కలెక్టర్ కు పిర్యాదు చేసిన భారతీయ విద్యార్థి మోర్చ నాయకులు



**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

విద్యార్థి పై దాడి చేసి వాతలు వచ్చే విధంగా కొట్టిన యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కేరళ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యం లో కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ మాట్లాడుతూ., కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండల గోపాల్ పేట్ గ్రామంలో ఉన్న కేరళ పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కలెక్టర్ కి భారతీయ విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగిందని, విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ మౌలిక సదుపాయాలు కల్పించకుండా విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెడుతూ, ఫిజులు కట్టకపోతే ఇష్టానుసారంగా దౌర్జన్యంగా దాడి చేసి వాతలు వచ్చే విధంగా కొడుతున్నారని, గతంలో ఇదే విధంగా జరిగితే జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది కానీ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోలేకపోయారని మండి పడ్డారు. మండల విద్యా శాఖ అధికారి ఏలాంటి పర్యవేక్షణ లేకపోవడం, చర్యలు తీసుకోకపోవడం వల్లే యాజమాన్యం విద్యార్థులను బెదిరింపులకు పాల్పడుతూ విద్యాను వ్యాపారం చేస్తున్నారని, రేకుల షెడ్ లో పాఠశాలను నడుపుతూ సరైన సౌకర్యాలు లేకుండా ఒక్కు రూమ్ లో 80 నుంచి 100 మంది విద్యార్థులు కూర్చోబెడుతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కేరళ పాఠశాల గుర్తింపు ను రద్దుచేసి యజమాన్యంపై చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యశ్వంత్, జిల్లా నాయకులు శ్రవణ్, అభిలాశ్, శ్రేయన్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్

- ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి



**సూర్య, కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా మున్సిపల్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో సోమవారం రోజున మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఈ సమా వేశానికి హాజరై మున్సిపల్ కార్మికులకు కనీస వేతనము 26000 ఇవ్వాలని ఈఎస్ఐపి ఎఫ్ సౌకర్యం కల్పించాలని జీవో నెంబర్ వేతనాలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం వాటర్ వర్క్స్ ఎలక్ట్రిషన్ కంప్యూటర్ ఆపరేటర్లు శానిటేషన్ కార్మికులకు కనీస వేతనం సుప్రీం కోర్టు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఈ సమావేశంలో ఆయన అన్నారు.అదేవిధంగా ప్రమాదవశత్తు చనిపోయిన కార్మికులకు కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అదేవిధంగా పైన ఉన్నటువంటి అధికారుల వేధింపులు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కామారెడ్డి మున్సిపల్ లో కనీస వేతనాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం నిత్యవసర సరుకులు ఇతర పెరుగుతున్న జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.లేనియెడల భవిష్యత్తులో కామారెడ్డి మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వివిఎల్ నరసింహారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్ రైతు సంఘం నాయకులు దేవయ్య కామారెడ్డి మున్సిపల్ నాయకులు ఎం లక్ష్మణ్, రాజిరెడ్డి,రాజు,ఏ రాజు, ఆర్ నర్సింగరావు, అయాజ్, లక్ష్మణ్, కిషన్, జుబేర్, సుదర్శన్, శంకర్,రవీందర్, నర్సింలు, సంగారెడ్డి,రమేష్, రాములు,అంజయ్య, ఎల్లవ్వ, పద్మ, అంజవ ని,లక్ష్మీ,కృష్ణ, నీలం శ్రీనివాస్, విజయ్, కుమార్, శ్రీధర్,నరేష్, రాజా గౌడ్, నాగరాజు, ప్రకాష్, ఈ కార్యక్రమంలో 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

## మహిళా జీవనోపాదులపై అవగాహన కార్యక్రమం..

**సూర్య, రాజంపేట**



కామారెడ్డిలో జల జీవన్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ డైరెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కామారెడ్డి జిల్లాలోని అన్ని మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు హాజరయ్యారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, జెండర్ సమానత్వం ద్వారా మహిళ సాధికారతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. జీవనోపాదులకు సంబంధించి పలువిధమైన అవకాశాలను సమాఖ్య ద్వారా అందించడానికి పలు ప్రణాళికలను ప్రకటించారు. వీటిలో ప్లాస్టిక్ నిషేధంతో కూడిన కవర్స్ తయారీ, వాటర్ బాటిల్స్ తయారీ, ఆధారిత ఉత్పత్తులు, హస్తకళలు ఇతర జీవనోపాధి మార్గాలపై మహిళలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మహిళా సంఘాలకు మద్దతుగా మునిసిపల్ స్థాయిలో జీవనోపాధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయిం చగా, ఇది మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగించడంలో సహాయ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.డైరెక్టర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టుల ద్వారా మహిళలకు కొత్త అవకాశాలను అందించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యమని వివరించారు..

## నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**సూర్య - నవీపేట్**

మండల కేంద్రంలో గల విద్యుత్ ఉపకేంద్రం ఆవరణలో నేడు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 01:00 వరకు 33/11 కే.వి సబ్- స్టేషన్ నవీపేట్ వద్ద సి జి ఆర్ ఎఫ్ 2 నిజామాబాద్ చైర్ పర్సన్ ఇ, నారాయణ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ ఏడిఈ ప్రశాంత్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలో గల నవీపేట్, జన్నేపల్లి సెక్షన్ ల విద్యుత్ వినియోగదారులు హాజరై తమ సమస్యలను పరిష్కరిం చుకోవాల్సిందిగా తెలిపారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మా పూర్ గ్రామానికి గత రెండు వారాల క్రితం ఆ గ్రామంలోని గ్రామస్తుల కోరిక మేరకు మండల ప్రాథమి కోన్నత పాఠశాలకు. సానుకూలంగా స్పందించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ స్కూల్లో ఉన్న విద్యార్థులు అందరికీ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, నోట్ బుక్స్ కొనిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సోమవారం రోజున ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు తిమ్మాపూర్ గ్రామంలో మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని పిల్లలం దరికీ మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తన సొంత డబ్బులతో 33 మంది విద్యార్థులకు బ్యాగ్స్ , బాటిల్స్,నోట్ బుక్స్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్, ఉపాధ్యాయులు దివ్య శ్రీ, విద్యా ర్థులు, పంచాయితీ కార్యదర్శి జ్యోతి, అంగన్వాడీ టీచర్ గోదావరి, అమ్మ ఆదర్శ కమిటీ ఇంద్రజ , గ్రామ పెద్దలు , యువకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యా యులు గ్రామస్తులు కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కృష్ణా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ కు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా గౌడ్,మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, బిక్కనూర్ సంజీవ్ రెడ్డి, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ మామిడి రవీందర్,గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, తిమ్మాపూర్ గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్, సాయి బాబా, గంగారాం, సత్య నారా యణ, నరేందర్, వెంకట్, షెవ్వ గంగారాం, చిమ్మ సత్యనారా యణ, నీల సాయిబాబు, నరేందర్, రామ గౌడ్, ఎవన్, చాకలి రఘు, చిమ్మ సంగమేశ్వర్,తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,వెల్లుట్ల మాజీ సర్పంచ్ గంట రాజేశ్వరి సాయిలు, నగేష్ గౌడ్, వెల్లుట్ల సంతోష్,ధనావత్ బన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ..

**సూర్య - నవీపేట్**



మండలంలో గల నాళేశ్వర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల యొక్క క్యాలెండర్ ను సోమవారం పాఠశాల ఆవరణలో బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మగ్గరి హన్మండ్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హన్మండ్లు మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా నాళేశ్వర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తీర్చిదిద్దుతున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీపాద్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడా రంగంలో జిల్లా స్థాయికి ఎంపిక అయ్యే విధంగా కృషి చేస్తున్నా ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. పాఠశాలకు మావంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లక్ష్మి, మాజి సర్పంచ్ ద్యాగ సరిన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్, లక్ష్మణ్,రాజేందర్, రాజు,ఆక్లేష్, శేఖర్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన తెలంగాణ విశ్వవిద్యాలయ విద్యార్థులు

**సూర్య, కామారెడ్డి**



సౌత్ క్యాంపస్, తెలంగాణ విశ్వవిద్యాలయం పీజీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సోమవారం రోజున ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి లోని జువాలజీ మరియు ఫిషరీస్ మ్యూజియమును సందర్శించి మ్యూజియంలోని భద్రపరిచిన జీవరాశుల యొక్క దేహాల నిర్మాణాలు వాటి అమరిక గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో నిర్వహించే వివిధ కోర్సులు, పాఠ్యాంశాలు, కళాశాల యొక్క ప్రాముఖ్యత గురించి విభాగాధిపతి తిరుమల మల్హార్ వివరించడం జరిగింది. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ విద్యార్థులకు కళాశాల చారిత్రక నేపథ్యం, ప్రాముఖ్యత, బోధనలో ఉపయోగించే నూతన సాంకేతికత మరియు డిజిటల్ క్లాసులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ్ కుమార్, వైస్ ప్రిన్సి పల్ డాక్టర్ కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ విశ్వప్రసాద్, హిందీ విభాగ అధిపతి డాక్టర్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు తిరుమల మల్హార్, పవన్ కుమార్, మానస తదితరులు పాల్గొన్నారు.

## అంగట్లో దొంగల హల్చల్

**సూర్య,భీమ్‌గల్ :**

భీమ్‌గల్ అంగట్లో దొంగలు తమ చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. పట్టణం లో ప్రతి సోమవారం సంత జరుగుతుంది. సంతకు వివిధ గ్రామాల నుండి ప్రజలు వస్తారు. సంతకు వచ్చే వారిని టార్గెట్ చేస్తున్న దొంగలు అందిన కాడికి ఎత్తుకెలుతున్నారు. సంతలో ఉండే రద్దిని దొంగలు వారికి అనుకూలంగా చేసుకుంటున్నారు. క్షణాల్లో దొంగతనం చేసి తప్పించుకుంటున్నారు. రద్దీలో దొంగలు ఎవరో మంచి వారు ఎవరో గుర్తించే పరిస్థితి ఉండడం లేదు. తాజాగా సోమవారం జరిగిన సంతలో రెండు దొంగతనాలు జరిగాయి. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కుప్కల్ గ్రామానికి చెందిన బాబానగర్ నర్సు కూరగాయలు కొనుగోలు చేస్తుండగా బ్యాగ్ లో నుండి రూ 20000 కొట్టేసారు. పల్లికొండ గ్రామానికి చెందిన గంధం సుప్రియ స్థానిక సిల్వర్ మర్చంట్ లో బంగారం కొనుగోలు చేసి బ్యాగ్ లో ఉంచింది. బ్యాగ్ ను పక్కన పెట్టి కూరగాయలు కొంటుండగా బ్యాగ్ తో సహ బంగారు, బ్యాగ్ లో ఉన్న కొంత నగదును దొంగిలించారు. విషయం గమనించిన ఇరువురు బాధితులు పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## లక్ష్మాపూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద వచ్చినటువంటి ఐదు లక్షల రూపాయల నిధులతో లక్ష్మాపూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులు నిర్మాణం కు ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్మ సాయిబాబా ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ, గ్రామంలో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డు నాణ్యత లోపించకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం సోమవారం ప్రారంభించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిబాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.